వరాల తల్లీ.. రావమ్మా..

- వరలక్ష్మీ వ్రతాలకు సర్వం సిద్ధం
- మార్కెట్లకు శ్రావణ శోభ
- సామూహిక వ్రతాలకు ఆలయాల్లో ఏర్పాట్లు

సామర్లకోట: ప్రతి ఇంటికి లక్ష్మీ కళ ఆ ఇంటి ఇల్లాలే. శ్రావణమాసం శోభాయమానం అయ్యేది వారితోనే. ఈ నెల వస్తోందంటే హడావిడంతా వారిదే. నెల రోజుల ముందు నుంచే ఏ చీర కొనుక్కోవాలి.. ఏ ఆభరణం కొనాలి.. ఇంట ఏ ముగ్గులు వేయాలనే ప్రణాళికలు ఎన్నో. శ్రావణం లోని రెండో శుక్ర వారం వరలక్ష్మీ వ్రతం చేసుకోవడం ఆనవాయితీ. ఆ రోజు కుదరకపోతే మిగిలిన ఆ మాసంలోని మిగి లిన రెండు శుక్రవారాల్లో చేసుకుంటారు. వ్రత పూజలో వరలక్ష్మీ రూపును ఉంచుతారు.

పంచారామ క్షేత్రంలో..

పంచారామ క్షేత్రమైన శ్రీ బాల త్రిపుర సుందరి సమేత కుమారా రామభీమేశ్వరస్వామి ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలకు అధికారులు, ఆలయ సిబ్బంది ఏర్పాట్లు చేశారు. కలశ పాత్ర, జాకెట్టు ముక్క, బియ్యం మహిళలు తీసుకురా వలసి ఉంటుంది. పూలు, తోరాలు, ఆకులు, ప్లేటు, వరలక్ష్మీ రూపు, ప్రసాదం, లక్ష్మీదేవి ఫొటో, ప్రసా దాలను ఆలయం తరపున ఏర్పాటు చేస్తారు. సామూహిక వ్రతాలకు వచ్చే వారికి ఆలయ మొదటి అంతస్తు ప్రాకారం చుట్టు కూర్చునే ఏర్పాట్లు చేశారు. ఆలయ పండితుల మంత్రాలు అందరికి వినిపించేలా మైక్‌లు ఏర్పాటు చేశారు. ఆలయంలో వ్రతాలు పూర్తి చేసుకున్న వారికి ఆలయ అన్నదాన ట్రస్టు తరపున భోజనాలకు సిద్ధం చేశారు.


పిఠాపురం మార్కెట్‌లో కొనుగోలు దారులతో కిటకిటలాడుతున్న దుకాణాలు

కళకళలాడిన మార్కెట్లు

నియోజకవర్గ పరిధిలోని మార్కెట్లు మహిళలతో సందడిగా మారాయి. పెద్దాపురం మున్సిపాలిటీలో మెయిన్ రోడ్డు వెంబడి వరలక్ష్మీ వత్రాలకు ఉపయో గించే పత్రి, పూలు, పండ్లు, పసుపు, కుంకుమ విక్రయించే దుకాణాలు ఏర్పాటు చేశారు. అలాగే సామర్లకోటలో స్టేషన్ సెంటర్, మఠంసెంటర్లు మహిళల రద్దీతో కిటకిటలాడాయి.

వరలక్ష్మీ పూజకు వేళాయె

పిఠాపురం: మహిళలు అత్యంత భక్తిభావంతో జరుపుకొనే శ్రావణ శుక్రవారం రానే వచ్చింది. రెండో శుక్రవారాన్ని పురస్కరించుకుని వరలక్ష్మీ వ్రతాలను ఆచరించేందుకు మహిళలు సిద్ధ మయ్యారు. లక్ష్మీదేవి అమ్మవారిని వివిధ రూపాల్లో పూజించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. శ్రావణ శుక్రవారం నేపథ్యంలో గురువారం పిఠా పురం, సామర్లకోట పట్టణాలు, రూరల్ గ్రామాల్లో సందడి వాతావరణం కనిపించింది. మార్కెట్‌లో పత్రిలు, పండ్లు, వస్త్ర, బంగారు దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలా డాయి. పువ్వులు, పండ్ల ధరలు ఆకాశాన్నం టాయి. ఇక బంగారం ధర అందనంత ఎత్తుకు చేరుకోవడంతో బంగారు రూపులు కొనుగోలుకు చాలా మంది వెనకడుగు వేశారు. రాగి, వెండి రూపులతో సరిపెట్టుకున్నారు.

పూజా సామగ్రికి గిరాకీ

వరలక్ష్మీ వ్రతం సందర్భంగా లక్ష్మీదేవికి ప్రీతిక రమైన చామంతి పూలతో పాటు అన్ని రకాల పువ్వులకు గిరాకీ పెరిగింది. ఒక్కో చామంతి పువ్వును రూ.2 నుంచి రూ.5 చొప్పున మార్కెట్‌లో విక్రయించారు. ఈ పువ్వులతో పాటు కొబ్బరి కాయలు, అరటి పండ్లు, ఆవునెయ్యి, ఇతర పూజా సామగ్రికి కూడా డిమాండ్ పెరిగింది.


సామర్లకోటలో పండ్లు, పూజా సామగ్రి కొనుగోలు చేస్తున్న మహిళలు


పిఠాపురం పాదగయ క్షేత్రంలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్న భక్తులు

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

- 11 జిల్లాల డ్వామా పీఓలకు శిక్షణ
- ఈటీసీ వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమోహన్


డ్వామా అధికారులకు శిక్షణ ఇస్తున్న వైస్ ప్రిన్సిపాల్

సామర్లకోట: ఉపాధి హామీ పథకంలో పనులు మరింత నాణ్యతతో జరగడానికి ఇస్తున్న శిక్షణను డ్వామా అధికారులు సద్వినియోగం చేసుకోవాలని ఈటీసీ వైస్ ప్రిన్సిపాల్ ఇ.కృష్ణమోహన్ అన్నారు. స్థానిక విస్తరణ శిక్షణ కేంద్రంలో అల్లూరి సీతారామ రాజు, అనకాపల్లి, తూర్పుగోదావరి, పశ్చిమ, ఏలూరు, కాకినాడ, కోనసీమ, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం జిల్లాలో పని చేస్తున్న డ్వామా పీఓలకు మూడు రోజుల పాటు నిర్వహించే శిక్షణను గురువారం ఆయన ప్రారంభించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి గ్రామంలోను మొక్కలు నాటడం పై దృష్టి సారించాలన్నారు. ఈ మొక్కలలో 60 శాతం మునగ మొక్కలు ఉండేలా చూడాలన్నారు. ఈటీసీ ఫ్యాకల్టీలు పి.శ్రీనివాసరావు, ఎంఎస్ఎన్ రెడ్డి, బి.ఆంజనేయులు, వెంకటేశ్వరరావు, వి.ప్ర సాద్, నిహారిక, ఎస్‌కె మొహిద్దీన్‌లు మొదటి రోజు శిక్షణ నిర్వహించారు.

క్లుప్తంగా

షర్మిల కాంగ్రెస్ పార్టీలోకి వస్తే ఆహ్వానిస్తాం

కేంద్ర మాజీ మంత్రి పళ్లంరాజు


మూర్తిని పరామర్శిస్తున్న కేంద్ర మాజీ మంత్రి పళ్లంరాజు

పిఠాపురం: వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలోకి వస్తానంటే సాదరంగా ఆహ్వానిస్తామని కేంద్ర మాజీ మంత్రి ఎంఎం పళ్లంరాజు అన్నారు. ఆయన గురువారం ఇంటి వద్దే విశ్రాంతి తీసు కుంటున్న పిఠాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎస్ఎస్ఆర్ మూర్తిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్ల డుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి కుటుంబం అంటే తనకు ఎంతో గౌరవం అన్నారు. ఆయన కుటుంబం నుంచి షర్మిల కాంగ్రెస్ పార్టీలోకి వస్తానంటే సాదరంగా ఆహ్వానిస్తామని తెలిపారు. మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎస్ఎస్ఆర్ మూర్తిని పరామర్శిం చి ఆయన యోగ క్షేమాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో పిఠాపురం నియోజకవర్గ కాం గ్రెస్ పార్టీ నాయకులు మేడిది శ్రీనివాసరావు, శీరం లక్ష్మణప్రసాద్, సీరం రామజోగి, సీరం లక్ష్మణ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

'గాది' కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ


రామారావు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే దొరబాబు

కొత్తపల్లి: మండలంలోని కొండెవరం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు గాది రామారావు ఇటీవల గుండెపోటుతో మృతి చెం దారు. కాగా గురువారం ఎమ్మెల్యే పెండెం దొరబాబు కొండెవరంలో రామారావు కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు ఆనాల సుదర్శన్, కొత్తపల్లి వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్య క్షుడు మారిశెట్టి సత్తిబాబు, మండల కో ఆప్షన్ సభ్యుడు కారే శ్రీనివాసరావు, సచివాలయ కన్వీ నర్ గాది గంగాబాబు, ఇంటి బాబ్జి, అనిల్, బం దిలి సూరిబాబు తదితరులు ఉన్నారు.

బీఎల్‌ఓలకు శిక్షణ


శిక్షణలో మాట్లాడుతున్న నియోజకవర్గ ప్రత్యేకాధికారి సుబ్బారావు

కొత్తపల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో గురువారం ఓట్ల తొలగింపుపై బీఎల్ ఓలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా నియో జకవర్గ ప్రత్యేకాధికారి సుబ్బారావు మాట్లా డుతూ ఇంటింటా సర్వేలో ఓటరు లిస్టు, ఓటరు ఐడీ కార్డులో ఉన్న వివరాలను క్షుణ్ణం గా పరిశీలించాలన్నారు. ఓట్ల తొలగింపు, తొల గించిన వారికి నోటీసులు జారి చేయడం, ఓట్ల బదిలీ, నకిలీలు, మృది చెందిన వారి ఓట్లు తొలగింపుపై శిక్షణ ఇచ్చారు. 2024 జనవరి 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండే వారిని ఓటర్ల జాబితాలో చేర్చినట్టు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రసాద్ తదిత రులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీదేవి విగ్రహ ప్రతిష్ఠ


రామాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

పెద్దాపురం: పట్టణంలో నాయీ బ్రాహ్మణ కాలనీలో నూతనంగా నిర్మించిన సీతారామ గణపతి సాయి ఆలయం రామాలయంలో గురువారం లక్ష్మీదేవి విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు విడదాసరి రాజా, తమిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ట వైభవం గా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సి పల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, కౌన్సి లర్లు ఆరెళ్లి వీర్రాఘవులు, కో-ఆప్షన్ సభ్యులు వాసంశెట్టి గంగ తదితరులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ అన్నదానాన్ని వారు ప్రారంభించగా వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు


దుర్గాడలో వృద్ధురాలికి ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే పెండెం దొరబాబు

- ఎమ్మెల్యే పెండెం దొరబాబు
- దుర్గాడలో గడపగడపకూ మన ప్రభుత్వం

పిఠాపురం: కులమతాలు, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్టు ఎమ్మెల్యే పెండెం దొరబాబు తెలిపారు. గొల్లప్రోలు మండలం దుర్గాడలో గురువారం ఎమ్మెల్యే గడపగ డపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా ? లేదా అని లబ్ధిదారులను ఆరా తీశారు. గత నాలుగేళ్లలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటివరకూ ఏ ప్రభుత్వం చేయని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేశారన్నారు. గత టీడీపీ హయాంలో వైఎస్సార్ సీపీ కార్యకర్తలకు ఒక్క పథకం కూడా అం దకుండా వివక్షత చూపించారని విమర్శించారు. ప్రస్తుతం తమ ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా పథకాలు పంపిణీ చేస్తున్నామన్నారు. పారదర్శకం గా అర్హులను గుర్తించి వారికి పథకాలు అందిస్తు న్నట్టు తెలిపారు. గడపగడపకూ మన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రజల నుంచి వస్తున్న విజ్ఞప్తులను స్వీకరించి వాటి పరిష్కారానికి వెంటనే తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఆకుల శ్రీనివాసు, శివకోటి అప్పలకొండ, వెలుగుల సత్యనారాయణ, వైస్ సర్పంచ్ పంపన సూర్యచంద్ర రావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, వైఎస్సార్ సీపీ నేతలు పాల్గొన్నారు.

రైల్వే బంటా నీళ్లలో చేపలకు వేలం

సామర్లకోట: స్థానిక రైల్వే స్టేషన్ పరిధిలో ఉన్న బం టా నీళ్లలో (చెరువులో చేపలు పట్టుకుని పోవడానికి 25వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు సీనియర్ సెక్షన్ కార్యాలయం వద్ద బహిరంగ వేలం జరుగుతుందని సీనియర్ సెక్షన్ ఇంజినీర్ రామసుబ్బారావు గురు వారం ఒక ప్రకటనలో తెలిపారు. సామర్లకోట అసిస్టెంట్ డివిజినల్ ఇంజినీర్ సమక్షంలో 2023-28 వరకు ఐదేళ్లకు నిబంధనలతో కూడిన పాట జరుగుతుందన్నారు. పాటదారులు 18 శాతం ఈఎస్టీటీ చెల్లించాల్సి ఉంటుందన్నారు. ద్వార పూడి యార్డు వద్ద 7,560 చదరపు మీటర్ల విస్తీర్ణం లో ఉన్న బంటాకు రూ.1,02,630గా నిర్ణయించి నట్టు తెలిపారు. అలాగే ద్వారపూడి హామాలీస్ విశ్రాంతి గది వద్ద 1,496 చదరపు మీటర్ల విస్తర్ణం లోని బంటాకు రూ.21,120గాను, ద్వారపూడి పై లైనులో 960 చదరపు మీటర్ల విస్తీర్ణంలో బంటాకు రూ.13,420గాను, 9000 చదరపు మీటర్ల విస్తీర్ణం లోని బంటాకు రూ.1,22,430గాను ద్వారపూడి కిం ది లైను 5000 చదరపు మీటర్ల విస్తీర్ణంలోని బం టాకు రూ.67,980గాను, బలభద్రపురం స్టేషన్ కిం ది లైన్ 1,440 చదరపు మీటర్ల బంటాకు రూ.19,690గా నిర్ణయించినట్టు తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఆయా బంటాలను నిర్ణయించిన రేటు నుంచి పాటలో పాల్గొన్నాలన్నారు.

పనుల్లో ప్రమాణాలు పాటించాలి


సీసీ రోడ్డు నిర్మాణ పనులు పరిశీలిస్తున్న వీర్రాఘవరావు

పెద్దాపురం: గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టులు మరింత నాణ్యతతో నిర్మించాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కంటే వీర్రాఘవరావు అన్నారు. మండలంలోని వడ్లమూరు గ్రామంలో జరుగు తున్న పలు అభివృద్ధి పనులను గురరువారం ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా వీర్రాఘవరావు మాట్లా డుతూ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతంలో ప్రజ లకు అవసరమైన మౌలిక వసతుల కల్పన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆయన వెంట ఇంజినీరింగ్ అసి స్టెంట్ జగదీష్, భార్గవి, ఉండమట్ల గంగాధర్ తదితరులున్నారు.

పొలంబడిపై అవగాహన కల్పించాలి


పొలంబడిలో రైతులకు సూచనలిస్తున్న ఏఓ సంజయ్

పెద్దాపురం: పొలంబడిపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాల్సిన బాధ్యత వీఏఏ, వీహెచ్ఏలదేనని ఎం ఏఓ ఎం.సంజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని కాండ్రకోటలో శుక్రవారం వ్యవసాయ సహాయకులు స్రవంతి అధ్యక్షతన పొలంబడిపై శిక్షణ సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ పొలంబడి ముఖ్యోద్దేశం, రైతులకు చేకూరే లబ్ధిపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఆకుముడత, దోమపోటుపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమం లో ఏఈఓ ప్రసాద్, రైతులు, ఆయా గ్రామాల వీఏ ఏలు, వీహెచ్ఏలు పాల్గొన్నారు.

కోవిడ్ వ్యాక్సిన్ ట్రయల్స్‌లో ప్రత్తిపాడు వాసి


వెంకటేష్‌ను సత్కరిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్

ప్రత్తిపాడు: కోవిడ్ వ్యాక్సిన్ ట్రయల్స్ పాల్గొన్న ప్రత్తి పాడు గ్రామానికి చెందిన ముక్కు వెంకటేష్‌ను ఇటీ వల తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ సత్క రించారు. ప్రత్తిపాడు గ్రామానికి చెందిన విశ్రాంత ఎంఈఓ ముక్కు సుబ్రహ్మణ్యం కుమారుడు వెంక టేష్ నాగ్‌పూర్‌లో జియో కంపెనీలో మేనేజర్‌గా పని చేస్తున్నాడు. కోవిడ్ సమయంలో వ్యాక్సిన్ కని పెట్టడానికి భారత్ బయోటెక్ ఆధ్వర్యంలో గిల్లా ర్కర్ ఆసుపత్రిలో డాక్టర్ చంద్రశేఖర్ నిర్వహించిన క్లినికల్ ట్రయల్స్‌లో నాగ్‌పూర్‌కు చెందిన 50 మంది యువకులు పాల్గొన్నారు. వారిలో ముక్కు వెంక టేష్ ఒకరు. కోవిడ్ వ్యాక్సిన్ విజయవంతమైన సం గతి తెలిసిందే. కాగా ఇటీవల నాగపూర్ వచ్చిన సీఎం కేసీఆర్‌ను ఉభయ తెలుగు రాష్ట్రాల యువ కులు కలిశారు. వారి ద్వారా క్లినికల్ ట్రయల్స్‌లో పాల్గొన్న ముక్కు వెంకటేష్ ధైర్యాన్ని సీఎం కేసీఆర్ ప్రశంసించి, శాలువాతో సత్కరించారు.

వైభవంగా పరదేశమ్మతల్లి తీర్థం


ప్రత్యేక అలంకరణలో పరదేశమ్మతల్లి


అమ్మవారికి దర్శనాలకు క్యూ కట్టిన భక్తులు

తుని రూరల్: ఎస్.అన్నవరం పంచాయతీ కొత్త సూరవరంలో కొలువైన పరదేశమ్మతల్లి తీర్థ మహో త్సవం గురువారం వైభవంగా జరిగింది. తెల్లవారు జాము నుంచే అమ్మవారి దర్శనాలకు భక్తులు పోటె త్తారు. ఎస్.అన్నవరం, తుని, కవలపాడు, అనకాప ల్లి జిల్లా పాయకరావుపేట మండలం రామభద్రపురం , పాల్తేరు, ఈదట తదితర గ్రామాల నుంచి పెద్ద సం ఖ్యలో తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శిం చుకుని మొక్కులు తీర్చుకున్నారు. జాతరోత్సవాల ముగింపు సందర్భంగా పరదేశమ్మ బాలభక్త వినా యక సంఘం ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించారు. జేడీ డ్యాన్స్ బేబీ డాన్స్, కూచి పూడి, భరత నాట్యం, చిన్నపిల్లల గాజులు, బొమ్మల ప్రదర్శన భక్తులను అలరించాయి. పరదేశమ్మ బాల భక్త వినాయక సంఘం అధ్యక్షుడు వేముల శివన్నా రాయణ, కార్యదర్శి పైల వెంకటరమణ (రాజు), కోశాధికారి చవితిన సన్యాసిరావు, మాజీ అధ్యక్షుడు గంటా చక్రరావు తదితరులు పాల్గొన్నారు.

తేలు కుట్టి విద్యార్థి మృతి

- ఫలించని సత్వర వైద్యం
- శరీరమంతా విషం వ్యాపించి క్షీణించిన అవయవ చైతన్యం
- తల్లిదండ్రుల రోదనలతో మిన్నంటిన జీజీహెచ్ ఆవరణ

కాకినాడ క్రైం: ఉన్నత చదువులు చదివి జీవితం బం గారుమయం చేసుకోవలసిన ఓ విద్యార్థి తేలు కుట్ట డంతో ప్రాణాలు కోల్పోయాడు. కపిలేశ్వపురం మండలం కోరుమిల్లి గ్రామానికి చెందిన యాళ్ల అభిలాష్ (14) వాకతిప్ప జెడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. ఎప్పటిలాగే, గురువారం ఉదయం పాఠశాలకు వచ్చాడు. ఉదయం 10 గంటల సమయంలో తరగతి గదిలో చివర ఉన్న విరిగిపోయిన బెంచీల మూలల్లో వ్యర్థా లను శుభ్రం చేసేందుకు తన స్నేహితుడితో కలిసి వెళ్లాడు. అలా శుభ్రం చేస్తుండగా ఓ తేలు అభిలాష్ చేతిపై కుట్టింది. అది గమనించిన మరో విద్యార్థి తేలుని కొట్టి చంపాడు. ఆ తక్షణమే తరగతి ఉపా ధ్యాయుడు మరో ఉపాధ్యాయుడు రాజ్‌కుమార్‌కు చెప్పి అభిలాష్‌ను స్థానిక పీహెచ్‌సీకి పంపారు. అక్కడి వైద్యుడు మందులు ఇచ్చారు. కాసేపటికి విద్యార్థికి వాంతులయ్యాయి. మెరుగైన వైద్యం కోసం కాకినాడ జీజీహెచ్‌కు సిఫార్సు చేయగా అభి లాష్‌ను రాజ్‌కుమార్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే నాడి కొట్టుకోవడంలో ప్రతికూల మార్పు లు వచ్చాయని వైద్యులు గుర్తించారు. వైద్యం మొద లైన కొద్ది సేపటికి మూడు రక్తపు వాంతుల య్యాయి. అత్యవసర స్థితి ఎదురుకావడంతో ఐసీ యూలో ఉంచి వైద్య సేవలు అందించారు. విద్యార్థి పరిస్థితి తెలుసుకున్న ఎంఎల్‌సీ తోట త్రిమూర్తులు విద్యార్థి ఆరోగ్యంపై ఆందోళన వ్యక్తం చేస్తూ జీజీ హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ హేమలతాదేవిని ఫోన్‌లో సంప్రదించి మెరుగైన వైద్య సేవలు అందిం చాలని కోరారు. అభిలాష్‌కు వైద్యం కొనసాగుతుం డగా అప్పటికే తేలు విషం శరీరం మొత్తానికి అం చెలంచెలుగా వ్యాపించి కీలక అవయవాల పని తీరుని పూర్తిగా దెబ్బతీసింది. సమయం గడుస్తున్న కొద్ది అవయవాలన్నీ ఒకొక్కటిగా క్షీణించడం మొదలు పెట్టాయి. ఈ స్థితిలో మృత్యువుతో పోరాడిన అభిలాష్ గురువారం రాత్రి ప్రాణాలు కోల్పోయాడు. అభిలాష్ తండ్రి ప్రసాద్ ఓ దినసరి కూలి. ఈయనకు ఇద్దరు కుమారులు ఉండగా అభి లాష్ చిన్నవాడు. కుమారుడి మరణంతో తల్లిదం డ్రులు జీజీహెచ్ ఆవరణలో గుండెలవిసేలా రోదిం చారు. పదుల సంఖ్యలో విద్యార్థులు, ఉపాధ్యా యులు కాకినాడ జీజీహెచ్‌కు చేరుకున్నారు.

చంద్రయాన్-3 విజయవంతంపై సంబరాలు


ఏలేశ్వరంలో జాతీయ జెండాలతో సంబరాలు చేసుకుంటున్న విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు


శంఖవరంలో మానవహారంగా ఏర్పడిన విద్యార్థులు

ఏలేశ్వరం: చంద్రయాన్-3 ప్రయోగం విజయ వంతం కావడంతో పట్టణంలో గురువారం సం బరాలు చేశారు. విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో జాతీయ జెండాలు, బెలూన్లు చేతప ట్టుకుని పట్టణంలోని పలు వీధుల మీదుగా ఊరే గింపు నిర్వహించారు. స్థానిక బాలాజీచౌక్ వద్ద సంబరాలు చేసి శాస్త్రవేత్తలకు సంఘీభావంగా నినాదాలు చేశారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వీహె చ్‌పీ నాయకులు కటకం కిరిటీ, పాటోలు దేవి, ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సీహెచ్ పుల్లయ్య, స్వామి దయానందా సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల మానవహారం

శంఖవరం: చంద్రయాన్-3 ప్రయోగం విజయ వంతంతో శంఖవరంలో విద్యార్థులు, ఉపాధ్యా యులు గురువారం సంబరాలు జరిపారు. స్థానిక ఆదర్శ పాఠశాల ఆవరణలో విద్యార్థులు కం గ్రాట్స్ ఇస్రో ఆకారంలో మానవహారంగా ఏర్ప డ్డారు. పాఠశాల నుంచి ర్యాలీ చేశారు.

బ్రేకులు ఫెయిలై ఆటో బోల్తా

- నలుగురి పరిస్థితి విషమం, కేజీహెచ్‌కు తరలింపు
- మరో ఆరుగురికి స్వల్ప గాయాలు
- క్షతగాత్రులంతా కాకినాడ జిల్లా వాసులు
- సాగుల ఘాట్ రోడ్డులో ప్రమాదం

గూడెంకొత్తవీధి: అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలం సాగుల ఘాట్ రోడ్డులో గురువారం ఆటో బోల్తా పడింది. ఈ ఘటనలో కాకి నాడ జిల్లాకు చెందిన నలుగురికి తీవ్రంగానూ, మరో ఆరుగురికి స్వల్పంగానూ గాయాలయ్యాయి. కాకినాడ జిల్లా దుమ్ములపేటకు చెందిన 20 మంది క్రైస్తవ మత ప్రచారకులు మత ప్రచారానికి గూడెం కొత్తవీధి మండలం చీడిగొంది, లక్కవరం గ్రామా లకు రెండు ఆటోల్లో బయలు దేరారు. ఈ క్రమంలో సాగుల ఘాట్ రోడ్డులో పది మంది ప్రయాణి కులతో వస్తున్న ఆటో బ్రేకులు ఫెయిలై బోల్తా పడిం ది. ఈ ప్రమాదంలో సర్జన్‌కుమార్ (50), తాతా రావు (30), ఇజ్రాయిల్ (35), జోసఫ్ (30)లకు తీవ్ర గాయాలయ్యాయి. వారి పరిస్థితి విషమంగా ఉండటంతో వెంటనే 108 వాహనంలో గూడెం ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు వినయ్‌కు మార్, అచ్యుత్ వెంటనే ప్రాథమిక వైద్యం అందిం చారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం వారిని కేజీహెచ్‌కు తరలించారు. మరో ఆరుగురు నూకరా జు, ఆనందరావు, శ్రీనివాస్, క్రాంతి, రమేష్, సాయి లకు గాయాలైనా వారి పరిస్థితి నిలకడగా ఉంది. వారికి స్థానిక ఆస్పత్రిలోనే వైద్య సేవలందించారు.